# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 66 | విశాఖపట్నం | 6-12-2025 శనివారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 66 | VISAKHAPATNAM | 6-12-2025 SATURDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934


## టీచర్లను గౌరవించడంతో పాటు

# పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతాం: చంద్రబాబు



**పార్వతీపురం, పతాకం న్యూస్:** దేశానికి ప్రజలే పెద్ద ఆస్తి అని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. పిల్లల నాలెడ్జి చూస్తే చాలా ఆశ్చర్యం వేసిందన్న సీఎం వీళ్లకు సానపెడితే ప్రపంచాన్నే శాసిస్తారని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా భామిని గ్రామంలో పర్యటించిన సీఎం మెగా టీచర్ పేరెంట్ మీటింగ్ పాల్గొన్నారు. మంత్రి లోకేశ్?తో కలిసి ఏపీ మోడల్ స్కూల్‌లో భోదనకు సంబంధించిన వినూత్న పద్ధతుల ప్రదర్శనను తిలకించారు. రాష్ట్ర సమగ్ర శిక్షా రూపొందించిన ప్రాథమిక నమూనా తరగతి గదిని పరిశీలించారు. విద్యార్థుల మధ్య సీఎం, మంత్రి కూర్చొని వారితో ముచ్చటించారు. తరగతి గదిలో బోధన, తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

రాజకీయ నాయకులు కూడా ఈ స్థాయిలో సభ నిర్వహించలేరని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ఈ విధానం రాష్ట్రవ్యాప్తంగా 53 పాఠశాలల్లో అమలవుతోందని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వెల్లడించారు. దేశానికి ప్రజలు, పిల్లలే ఆస్తి అని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు పిల్లలు భారం అనుకున్నారు కాని ప్రస్తుతం పిల్లలే ఆస్తి, తల్లిదండ్రుల భవిష్యత్ అని గమనించాలని అన్నారు. ఆధునిక ప్రపంచంలో నైతిక విలువలు కొరవడ్డాయని ఇప్పుడు నైతిక విలువలతో కూడిన సమాజం సృష్టిగా పనిచేస్తున్నామని చెప్పారు. చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని సీఎం తెలిపారు. "వినూత్న కార్యక్రమాలకు పిల్లలు ఎప్పుడూ ముందుండాలి. పిల్లల ప్రతిభను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయగలగాలి. లోపం ఎక్కడ ఉందో గమనించి వెంటనే సరిచేయాలి. పిల్లలకు చదువుతో పాటు ఆటలు, పాటలు కూడా ఉండాలి. వారు ఆడుతూ పాడుతూ చదువుకోవాలి. తక్కువ సమయమైనా పిల్లలు ఇష్టపడి చదివితే బాగుంటుంది. ప్రజలను ఆస్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో అన్ని దేశాల్లో జనాభా తగ్గిపోతున్న పరిస్థితి. భవిష్యత్తులో పిల్లలు ఎక్కువ ఉండే దేశం భారత్ అవుతుందని చంద్రబాబు తెలిపారు. అత్యాధునిక విద్యను తీసుకొచ్చేందుకు ముందుకెళ్తున్నామని ఆ దిశగా టీచర్లలో నైపుణ్యాలు పెంపొందించేందుకు విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని సీఎం అన్నారు. దశలవారీగా టీచర్లందరికీ ప్రపంచస్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురిచేశారని కాని కూటమి ప్రభుత్వం టీచర్లను గౌరవించడం ప్రథమ కర్తవ్యంగా పెట్టుకుందని వివరించారు. టీచర్లను గౌరవించడంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గతంలో విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు ఇప్పుడు ఆ పరిస్థితిని చక్కదిద్దామని అన్నారు. కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకెళ్తోందని తెలిపారు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకొస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్ర నినాదంతో ముందుకెళు_న్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలిచ్చే స్థాయికి చేరతారని ఆశిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ముస్తాబు కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అలానే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని వెల్లడించారు. పిల్లలు వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని సీఎం కొనియాడారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమిట్ నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే విద్యాశాఖలో 29 సంస్కరణలు తీసుకొచ్చామని రాబోయే రోజుల్లో మరిన్ని సంస్కరణలు తెస్తామని సీఎం అన్నారు.

# శాంతి పక్షానే భారత్

## పుతిన్‌కు మోడీ స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుం దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇం డియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ సపోర్ట్ ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్–రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా–రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు.


## అవినీతి అనకొండలు

# ఇద్దరూ ఇద్దరే



**ఏలూరు, పతాకం న్యూస్:** ఏలూరు జిల్లా కొయ్యలగూడెం ఆర్.ఎస్. డబ్ల్యు. ఎస్.కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖా అధికారులు దాడి చేశారు. కోటేశ్వరరావు అనే వ్యక్తి కొయ్యలగూడెం మండలంలో ఆర్డబ్ల్యూఎస్ వాటర్ పనులని కాంట్రాక్ట కి చేస్తూ ఉంటాడు. కాంట్రాక్టర్ చేసిన పనులకి చెందిన 75లక్షల రూపాయలు విడుదల కావాల్సి ఉంది. వాటిని మంజూరు చేయవలసిం దిగా కొయ్యలగూడెం అధికారులని కోరారు. బిల్లు మంజూరు కోసం కోటేశ్వరావు ను... ఏ.ఈ మురళీకృష్ణ లక్ష రూపాయలు , డీ.ఈ రమేష్ యాభైవేలు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ డీఎస్పీ సుబ్బరాజు తెలిపారు. కాంట్రాక్టర్ నగదు ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ నీ ఆశ్రయించారనీ ఈ క్రమంలో గురువారం రాత్రి ఏఈ , డిఇ లక్షా యాభైవేలు నగదు తీసుకుంటూ ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు. పూర్తి విచారణ అనంతరం ఇద్దరిని ఎసిబి కోర్ట్ లో హాజరుపరుస్తామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు తమ విధులు నిర్వహించడానికి లంచం డిమాండ్ చేస్తే అవినీతి నిరోధక శాఖ అధికారులకి కానీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్ కి సమచారం అందించాలని కోరారు. ప్రభుత్వ అధికారులకు ప్రజలు లంచం అలవాటు చేయవద్దు అని సూచించారు.

# చదువే బలమైన ఆయుధం: పవన్




**పల్నాడు జిల్లా, పతాకం న్యూస్:** నేటితరం విద్యార్థుల ఆలోచనలు, ప్రవర్తనే మన దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి దాగి ఉంటుందని దాన్ని వెలికితీసి విద్యార్థులను ప్రతిభావంతులుగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట శ్రీ శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్–టీచర్ మీటింగ్‌కు పవన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. చదువే బలమైన ఆయుధమని లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని పవన్ అన్నారు. గురువును దైవంగా భావించే సంస్కృతి మనదని చెప్పారు. పిల్లల జీవితాలను ఉపాధ్యాయులే ఎక్కువ ప్రభావితం చేస్తారన్నారు. పాఠశాలలో సరైన గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ లేని విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ పూర్తిస్థాయి గ్రంథాలయంతో పాటు 25 కంప్యూటర్లను తన సొంత ఖర్చుతో సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఆడుకునేందుకు సరైన గ్రౌండ్ లేదని విద్యార్థులు చెప్పడంతో అందుకు తగిన స్థలం చూడాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఒకప్పుడు నాయకులు పాఠశాలల కోసం భూములు ఇచ్చేవారని ఇప్పుడు భూములు లాక్కోవడం వల్లే క్రీడా మైదానాలు లేకుండాపోయాయని ఈ సందర్భంగా పవన్ వ్యాఖ్యానించారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఇలాంటి సమావేశాలు ఎప్పుడు జరగలేదన్నారు. పవన్ కల్యాణ్‌తో 1998లో సినిమా తీయాలని భావించినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లోకి రావడంతో అది సాధ్యం (తరువాయి 2వ పేజీలో)



## యథేచ్ఛగా గంజాయి రవాణా, అమ్మకాలు

5లో

# తెలంగాణ కోసం ఎవరినైనా కలుస్తా: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, పతాకం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తానని, అవసరమైతే ఢిల్లీతోనైనా పోరాడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే ఢిల్లీనైనా ఎదుర్కొంటానని, నిధుల కోసం వెనుకాడేది లేదని తేల్చి చెప్పారు.ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి నిధులు అడగడం, అనుమతులు కోరడం ముఖ్యమంత్రిగా తన బాధ్యత అని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విషయాల కోసం ఎంత దూరమైనా వెళ్లే ఓపిక, వయస్సు తనకు ఉన్నాయని, సమస్యను వివరించే పరిజ్ఞానం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు.




పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా..

అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా..

పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS

State Bank of India

A/c No: 44576280686

IFSC:SBIN00021297

DUVVADA BRANCH

పతాకం న్యూస్ APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## రూపాయి పతనం - పర్యవసానాలు

మన రూపాయి విలువ ఎన్నడూ లేనంతగా నేడు పతనమైంది. ఒక డాలర్‌కు 90 రూపాయలు చెల్లించాల్సిన స్థితికి విలువను కోల్పోయింది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు డాలర్‌తో రూపాయి విలువ రూ.62.33 ఉండగా.. ఈ గురువారానికి రూ.90.37 పైసలకు పతనమైంది. ఒకవైపు దేశ స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) పెరిగి, ప్రపంచ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం దూసుకుపోతుందని కేంద్ర పాలకులు, వారి అనుచరగణం గగ్గోలు పెడుతుంటే, రూపాయి విలువ మాత్రం వేగంగా దిగజారిపోతున్నది. రూపాయి విలువ పతనంపై ఆర్థిక నిపుణులు, రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన ఎగుమతుల కంటే దిగుమతులు పెరగడం, అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ డిమాండ్ పెరగడంతో పాటు, మన దేశం నుండి మదుపుదారులు చైనాకు తమ డబ్బును తరలిస్తుండడం, దేశ ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోవడం, మోడీ ప్రభుత్వం అమెరికాతో జరుపుతున్న వాణిజ్య చర్చలు ఇందుకు తక్షణ కారణాలుగా వీరు చెబుతున్నారు. వీటికి తోడు మన దేశ సంపన్నులు తమ సంపదను మన రూపాయలలో కాకుండా అమెరికన్ డాలర్లలో, బంగారంలో ఉంచుకోవడానికి ఎగబడుతున్న ధోరణి ఇటీవల బాగా పెరిగింది. విదేశీ ఇన్వెస్టర్లు ఈ రెండు రోజుల్లో రూ.4,335 కోట్ల షేర్లు అమ్మేశారు. 2025 జనవరి నుండి డిసెంబర్ 2వ తేదీ నాటికి 1.5 లక్షల కోట్ల విలువ చేసే షేర్లను అమ్మి సంపదను తరలించుకుపోయారు. విదేశాల నుండి మన దేశంలోకి బంగారం దిగుమతులు గత ఐదు నెలల్లో మూడు రెట్లు పెరిగాయి. ఇదే సమయంలో ట్రంప్ సుంకాల వల్ల అమెరికాకు మన ఎగుమతులు 28 శాతం పడిపోయాయి. రష్యాకు బదులు అమెరికా నుండి అధిక ధరకు చమురు దిగుమతి చేసుకోవడం పెరిగింది. సంపద సృష్టించేది సంపన్నులే అని నిత్యం జపించే పాలకులు నేడు రూపాయి పతనానికి కారణమవుతున్న ఈ సంపన్నుల గురించి మాట్లాడడంలేదు. ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలవిల కొట్టుకుంటుంటే ప్రధానమంత్రి మాత్రం ప్రధాని కార్యాలయం పేరు మార్పు, ప్రతిపక్షాలపై 'డ్రామా' విమర్శలు చేయడంలో బిజీగా వున్నారు. ఆయనను కీర్తించే వార్తాపత్రికలు, మీడియా సంస్థలు 'మరక కూడా మంచిదే' అన్నట్లుగా రూపాయి పతనం కూడా మంచిదే అని కథనాలు ఇచ్చే సాహసం చేస్తున్నాయి. స్వంత కరెన్సీ అనేది ఆ దేశ సార్వభౌమత్వానికి ఒక ముఖ్యమైన కొలమానం. అన్ని దేశాలు తమ స్వంత కరెన్సీతో వివిధ దేశాలతో వ్యాపారాలు చేస్తాయి. ప్రపంచ మార్కెట్‌లో ఆయా దేశాలు చేసే సరుకుల ఎగుమతులు, దేశ అంతర్గత ఆర్థిక స్థిరత్వాన్ని బట్టి కరెన్సీ విలువ పెరగడం, తగ్గడం జరుగుతుంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత స్థూలంగా అమెరికా డాలర్ ప్రపంచ కరెన్సీగా చెలామణిలోకి వచ్చింది. ఈ ఆధిపత్యాన్ని ఉపయోగించుకుని అనేక దశాబ్దాలుగా అమెరికా ప్రపంచంపై ఆర్థిక, సైనిక పెత్తనం చేయగలిగింది. ఈ పెత్తనాన్ని ప్రతిఘటించేందుకు అనేక దేశాలు ప్రయత్నిస్తూనే వున్నాయి. ఏమైనా ఇప్పటికీ అమెరికా డాలర్ పెద్దన్న స్థానంలోనే వుంది. అమెరికా అధ్యక్షుడు మన ప్రధానికి ప్రియమైన మిత్రుడు. వీరి మైత్రీ కాలంలోనే మన రూపాయి పతనం మరింత తీవ్రమైంది. స్వతంత్రం వచ్చిన తొలి 25 సంవత్సరాల తర్వాత మన రూపాయి డాలర్‌తో ఐదున్నర రూపాయల విలువను కోల్పోగా, ట్రంప్ రెండవసారి అధికారంలోకి వచ్చిన కేవలం ఈ పది నెలల్లో సుమారు ఆరు రూపాయల విలువను కోల్పోయింది. గత కొన్ని సంవత్సరాలుగా అమెరికా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. పారిశ్రామిక ఉత్పత్తి తగ్గింది. డాలర్‌కు పోటీ పెరిగింది. ఉపాధి అవకాశాలు కోల్పోయిన అమెరికా యువత పెద్ద ఎత్తున నిరసనలు చేస్తున్నారు. రాజకీయ రంగంలో దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సంక్షోభం నుండి అమెరికా కంపెనీలు, వారి పెట్టుబడి బయటపడాలంటే ఇన్నేళ్ళుగా ప్రపంచానికి చెప్పిన సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలకు భిన్నమైన విధానాలను అమలు చేయాలి. అందుకు ట్రంప్‌ను ఎన్నుకున్నారు. ఆయన అసంతృప్తితో వున్న యువతను ఆకర్షించేందుకు అనేక హామీలు, ఆందోళనలను పక్కదారి పట్టించేందుకు జాతి విద్వేషాలను రెచ్చగొట్టే ప్రకటనలతో ఎన్నికల్లో గెలిచాడు. తమ డాలర్ ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి, ఖర్చు లేకుండా సంపద పోగేసుకోవడానికి ప్రపంచంపై టారిఫ్ టెర్రరిజం ప్రకటించాడు. కరెన్సీ విలువను తగ్గించుకోవాలని వివిధ దేశాలపై ఒత్తిళ్లు తెస్తున్నాడు. తాను చెప్పినట్లుగా చమురును దిగుమతి చేసుకోవాలంటున్నాడు. అమెరికాలోని విదేశీ ఉద్యోగులను, వీసాదారులను రకరకాలుగా వేధిస్తున్నాడు.

## 400 ఇండిగో విమానాలు రద్దు- ఎయిర్‌పోర్టుల్లో ప్యాసింజర్ల పడిగాపులు- కేంద్రంపై రాహుల్ విమర్శలు




**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సేవల్లో కొన్నిరోజులుగా తీవ్రమైన అంతరాయం ఏర్పడుతోంది. నాలుగు రోజులుగా కొనసాగుతున్న సంక్షోభం వల్ల దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దు అవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని విమానాశ్రయాల్లో పరిస్థితి నియంత్రణలో లేకపోవడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దిల్లీ విమానాశ్రయంలో వేలాది బ్యాగులు టెర్మినల్‌లో పేరుకుపోయాయి. 12-14 గంటల పాటు ప్రయాణికులు నీరు, భోజనం కూడా అందక తీవ్ర అసహనానికి గురయ్యారు. "12 గంటల నుంచి ఎదురు చూస్తున్నాం. ఒక్కసారి ఒక గంట, మరోసారి రెండు గంటలు అని చెబుతున్నారు. పెళ్లికి వెళ్లాలి, లగేజీ లేదు, సమాచారం లేదు. ఇది మానసిక యాతనే" అని ఒక ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. హైదరాబాద్, చెన్నై, గోవా విమానాశ్రయాల్లో కూడా పరిస్థితి భిన్నంగా ఏం లేదు. అక్కడ కూడా కొందరు ప్రయాణికులు ఆగ్రహంతో అరుస్తూ, నినాదాలు చేస్తూ సిబ్బందిని ప్రశ్నిస్తూ కనిపించారు. కొంతమంది ఎయిర్‌లైన్స్ కౌంటర్లను చుట్టుముట్టి వివరాలు అడిగారు. గోవా ఎయిర్‌పోర్టులో పోలీసులు ప్రయాణికులను శాంతింపజేయాల్సి వచ్చింది. రాజకీయ నాయకులు ఇలా! ఇండిగో విమాన రద్దులు, ఆలస్యాల నేపథ్యంలో రాజకీయ నేతలు కూడా స్పందించారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇది ప్రభుత్వపు మోనోపాలి మోడల్ ఫలితమని వ్యాఖ్యానించారు. న్యాయమైన పోటీ లేకపోవడం వల్లనే ఇటువంటి గందరగోళం జరుగుతోందని ఆయన విమర్శించారు. రాజ్యసభలో శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం) ఎంపీ ప్రియాంకా చతుర్వేది నిబంధన 180 కింద నోటీసు ఇవ్వడంతో పాటు పౌర విమానయాన మంత్రిత్వశాఖ స్పందించాలని డిమాండ్ చేశారు. వేలాది ప్రయాణికుల భద్రత, సౌకర్యం ప్రమాదంలో పడటం అత్యంత ప్రాధాన్యమైన అంశమని పేర్కొన్నారు. వివిధ విమానాశ్రయాల్లో ఇండిగో శుక్రవారం నాడు 400కి పైగా విమానాలను రద్దు చేసింది. దిల్లీ విమానాశ్రయంలో బయలుదేరే, రాకపోకలతో సహా 220 కి పైగా విమానాలు రద్దు అయ్యాయి. ముంబయిలో 118 విమానాలు, బెంగళూరులో 100, హైదరాబాద్?లో 75, కోల్‌కతాలో 35, చెన్నైలో 26, గోవాలో 11 ఇండిగో విమానాలను రద్దు చేసింది. విశాఖపట్నం విమానాశ్రయంలో 49 డిపార్చర్లు, 43 అరైవల్స్ రద్దు కాగా, పుణె విమానాశ్రయం 16 అరైవల్స్, 16 డిపార్చర్లు రద్దు చేసినట్లు ప్రకటించింది. పుణెలో పార్కింగ్ బేలు ఇండిగో విమానాలతో నిండిపోవడంతో ఇతర ఎయిర్‌లైన్స్ విమానాలకూ ఇబ్బంది ఎదురైంది.

## రీజనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ అనకాపల్లి, చారిత్రక ప్రదేశం బొజ్జన్నకొండలను సందర్శించిన విద్యార్థులు




**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన రోలుగుంట జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ఎక్స్పోజర్ విజిట్‌లో భాగంగా రీజనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ అనకాపల్లి మరియు చారిత్రక ప్రదేశం బొజ్జన్నకొండలను సందర్శించారు. మొత్తం 60 మంది విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు టీ.వీ. శేషగిరిరావు,ఆంగ్ల ఉపాధ్యాయుని పి.వి.ఎం. నాగజ్యోతి,వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్ గోవింద, అగ్రికల్చరల్ టీచర్ లెక్కల నాగమణి ఈ విద్యా ప్రయాణంలో పాల్గొన్నారు. ఆర్ ఏ ఆర్ ఎస్ అనకాపల్లి సందర్శన శాస్త్రీయ వ్యవసాయంపై ప్రత్యక్ష అవగాహన విద్యార్థులు ఆర్ఏ ఆర్ఎస్ లో పరిశోధకుల మార్గదర్శకత్వంలో ఆధునిక వ్యవసాయ పరిశోధనలను పరిశీలించారు. ఈ కేంద్రంలో ప్రధానంగా వరి, చెరకు, మినుములు, కంది వంటి పంటల అభివృద్ధి, రోగ నిరోధక రకాలు, నేల ఆరోగ్యం, బయోఫెర్టిలైజర్లు, బయోకంట్రోల్ పద్ధతులపై విశేష పరిశోధనలు జరుగుతాయి.విద్యార్థులు ఆధునిక పంట సాంకేతికతలు పురుగు రోగ నియంత్రణ పరిశోధనలు కొత్తగా అభివృద్ధి చేసిన పంట రకాల నమూనాలు అనేవి సమగ్రంగా తెలుసుకున్నారు.పరిశోధకులు శాస్త్రీయ వ్యవసాయం భవిష్యత్ తరాలకు ఎంత అవసరమో విద్యార్థులకు వివరించారు.చారిత్రక బొజ్జన్నకొండ బౌద్ధ నాగరికతకు ప్రత్యక్ష నిదర్శనం విద్యార్థులు అనంతరం పురాతన బౌద్ధ పుణ్యక్షేత్రం బొజ్జన్నకొండను సందర్శించారు.ఇక్కడి గుహలు, బౌద్ధ శిల్పాలు, స్తూపాలు, రాతి మండపాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. గైడ్ పురావస్తు ప్రాధాన్యత, బౌద్ధ ధ్యాన విధానాలు,ఆ కాలపు సంస్కృతి గురించి వివరణ ఇవ్వగా,విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు.ఉపాధ్యాయుల స్పందన ఉపాధ్యాయులు పేర్కొంటూ శాస్త్రీయ వ్యవసారం నుంచి చారిత్రిక అవగాహన వరకు రెండు వైపులా విద్యార్థులకు ప్రాయోగిక జ్ఞానం పెరిగింది. ఇలాంటి విజిట్లు విద్యార్థుల ఆలోచనా పరిధిని విస్తరింపజేస్తాయన్నారు. ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులను అభినందిస్తూ,విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, సాంస్కృతిక అవగాహన పెరుగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.

## మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

**గాజువాక, పతాకం న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి వడ్లపూడి, కణితి, దుగ్గపువానిపాలెం, ఈర్లవానిపాలెం, అప్పికొండలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొని విద్యార్థులతో పాటు తరగతి గదిలో కాసేపు కూర్చొని వారితో ముచ్చటించారు. ఉపాధ్యాయులు డిజిటల్ పాఠాలను ఏ విధంగా బోధిస్తున్నారనే విషయాన్ని దగ్గరుండి తెలుసుకున్నారు. ఆ తర్వాత విద్యార్థులతో కూర్చుని ముచ్చటించి. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కోసం చెర్చించి వివరించారు. విద్యార్థులతో ఏర్పాటు చేసిన శాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 9 న జరిగే అవినీతి వ్యతిరేక దినోత్సవం కు ముఖ్యఅతిథిగా పోలీస్ కమిషనర్ కు ఆహ్వానం



**గాజువాక, పతాకం న్యూస్:** ఈనెల 9వ తేదీన నిర్వహించనున్న అవినీతి వ్యతిరేక దినోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొనాలని విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ డా. శంఖ బ్రత బాగ్చీ ని ఆహ్వానించారు. ది గాజువాక క్లబ్ అధ్యక్షులు చిక్కా సత్యనారాయణ, సమాజ్ వికాస్ సంస్థ అధ్యక్షులు టీ. వీ. నాగేశ్వరరావు శుక్రవారం పోలీస్ కమిషనర్ ను కలిసి ఆహ్వాన పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం వివరాలను సీపీ కి తెలియచేశారు. సిటీ పోలీసు శాఖ లో ఉత్తమం గా విధులు నిర్వహిస్తున్న పోలీసు ఉద్యోగులకు ఈ కార్యక్రమంలో సత్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరియు అవినీతి కి వ్యతిరేకంగా ప్రజల పాత్ర అన్న అంశం పై కాలేజీ విద్యార్థులకు జరిగిన వ్యాసరచన పోటీలలో విజేతలకు ముఖ్య అతిథుల చే మెమెంటోలు ప్రదానం చేయనున్నారు.

## నర్సీపట్నం పట్టణంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం పట్టణ సీఐ ఎస్కె గఫూర్ ఆధ్వర్యంలో శుక్రవారం ట్రాఫిక్ సిబ్బంది సమక్షంలో పట్టణ పరిధిలో ట్రాఫిక్ పై మైక్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల రాకపోకలు సాఫీగా సాగేందుకు మైక్ ద్వారా, ప్రత్యక్ష అవగాహన సమావేశాల ద్వారా సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టౌన్‌లో వాహనాలను రోడ్డుపై నిలపరాదని, నియమం ఉల్లంఘించినవారి వాహనాలు సీజ్ చేయబడతాయని హెచ్చరించారు. ఉదయం 6 నుండి రాత్రి 9 గంటల వరకు భారీ వాహనాల ప్రవేశానికి నిషేధం అమలులో ఉందని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ వాడకం, ర్యాష్ డ్రైవింగ్, సైలెన్సర్ మార్పులతో అధిక శబ్దం చేసే వాహనాలపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే మెయిన్ రోడ్లపై తోపుడు బళ్ళు పెట్టి అమ్మకాలు జరిపే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు అమలులో ఉన్నాయని, ట్రాఫిక్ నియమాలను పాటించి సహకరించాలని అయన కోరారు.

## చదువే బలమైన ఆయుధం: పవన్

కాలేదన్నారు. " విద్యార్థులకు ఉపాధి కల్పించేలా నైపుణ్యాలు అందించాలి. జాతీయ విద్యా విధానంలో స్కిల్ బేస్డ్ లెర్నింగ్ ఉండాలని ప్రధానికి విన్నవించా. కూటమి నాయకులు పిల్లలకు గ్రంథాలయం సదుపాయాలు కల్పించాలి. మెగా పీటీఎం సమావేశానికి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. మెగా పీటీఎం సమావేశాలు నిర్వహించాలన్న లోకేశ్ ఆలోచన అద్భుతం. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ అద్భుతంగా ఉంది. స్కూల్ క్రీడా మైదానం సరిపోవట్లేదని విద్యార్థులు నా దృష్టికి తెచ్చారు. విద్యార్థులకు క్రీడా మైదానం సమకూర్చేలా ఉన్నతాధికారులు పరిశీలించాలి. శ్రీశారదా జెడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తా. పిల్లల ఆలోచనలు మెరుగుపరిచేందుకు గ్రంథాలయం ఎంతో అవసరం. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు కృషి చేయాలి. శ్రీశారదా జెడ్పీ ఉన్నత పాఠశాలకు 25 కంప్యూటర్లు అందజేస్తాను." పవన్ కల్యాణ్ తెలిపారు.

అప్పుడే పిల్లల భవిష్యత్తు బాగుపడుతుంది : మరోవైపు ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక దినోత్సవంలో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు దండించినప్పుడు తల్లిదండ్రులు సహకరించాలని అప్పుడే పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులే తొలి గురువులని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అన్నారు.

శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని పాఠశాలలో మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తోందని రానున్న మూడేళ్లలో నాణ్యమైన విద్యకు గట్టి పునాదులు వేస్తామని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తోందని టీడీపీ ఇంఛార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు వెల్లడించారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. వివిధ జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# ప్రకృతి ఆధారంగా పంటలు పండించే రైతులను ప్రోత్సహించుదాం



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** ప్రకృతి ఆధారంగా పంటలు పండించే రైతులను ప్రోత్సహించుదాం అని ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం సెక్రటరీ చిరంజీవి చౌదరి అన్నారు. శుక్రవారం ఉదయం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రకృతి పంటల మేళాను చిరంజీవి చౌదరి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ జలవనరుల విభాగం స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ సందర్శించారు. ప్రతి స్టాల్ కీ వెళ్లి అక్కడ ఉన్న ప్రకృతి ఆధారంగా పండిన పంటలు, ఆ పంటలతో తయారు అయిన ఉత్పత్తులు గురించి అడిగి తెలుసుకున్నారు. సిద్ధ వైద్యులకు సాయిప్రసాద్ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో చిరంజీవి చౌదరి మాట్లాడారు. ప్రపంచానికి ఆహారం అందించే రైతుకు చేయూత ఇవ్వాలని కోరారు. ప్రకృతి పంటల మేళాను ఆదరిస్తున్న ప్రజలందరికీ అభినందనలు తెలియజేశారు. రాష్ట్రం అంతటా సిద్ధ వైద్యానికి సహకారం అందిస్తున్న వారు అందరికీ ఆయన సాలువా కప్పి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వారాహి ఫెడరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హలో వైజాగ్, టెర్రస్ గార్డెన్ గ్రూప్ లు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ, అగ్రి డివిఎవి వెంచర్స్ సంస్థల నేతృత్వంలో ఈ మేళా జరుగుతుంది అని వివరించారు.

ఈ కార్యక్రమంలో రైతు సాధికారత సంస్థ ఉత్తరాంధ్ర ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ బాబూరావు నాయుడు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరి రామకృష్ణ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, కార్యదర్శి పాలెం అశోక్, ప్రకృతి రైతులు పిఎల్ఎన్ రాజు, ఎన్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ట్రాఫిక్ నియంత్రణపై
# స్పీకర్ అయ్యన్న ప్రత్యేక సమీక్ష



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణపై స్థానిక స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. స్పీకర్ మాట్లాడుతూ పట్టణంలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు మరియు వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా, శాంతిభద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో నర్సీపట్నం డిఎస్పీ శ్రీనివాస్, పట్టణ సిఐ గఫూర్, రూరల్ సిఐ రేవతమ్మ, 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేష్, ఎస్సైలు రాజారావు, దామోదర్ పాల్గొన్నారు.

# ముప్పిన ధర్మింద్ర ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం






**గోపాలపట్నం, పతాకం న్యూస్:** ప్రియమైన శ్రేయోభిలాషులందరికీ, నా జన్మదినం సందర్భంగా నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపును విజయవంతం చేసినందుకు మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమం ప్రజులు సహకారంతోనే ఇంత ఘనంగా జరిగింది. మెడికల్ క్యాంపు ద్వారా మొత్తం 14 మంది కంటి ఆపరేషన్ల కోసం ఎంపికై, తదుపరి చికిత్స నిమిత్తం పుష్పగిరి ఐ హాస్పిటల్ లో చేయటానికి కంకణం కట్టుకున్నానని మీడియాతో తెలపారు . సమయస్ఫూర్తితో మాకు అండగా నిలిచి, పేద ప్రజలకు సేవ అందించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి కృతజ్ఞతలు మీకు నేను ఎప్పుడు అండగా ఉంటాను అని 58వ వార్డు అధ్యక్షులు ముప్పిన ధర్మింద్ర అన్నారు

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం




**సింధియా, పతాకం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పారిశ్రామిక ప్రాంతలో 40వ వార్డు ఏకేసి కాలనీ, సింధియా న్యూ కాలనీ, వివిధ స్కూల్లో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిధిలుగా వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వర రావు వార్డు టిడిపి ఇన్చార్జి ఆర్ఆర్ రాజు వార్డు జనసేన అధ్యక్షులు శివశంకర్ పాల్గొని మాట్లాడుతూ ఈ మెగా పీటీఎం కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు స్కూలుకు వచ్చి తమ బిడ్డల చదువుల పురోగతిని టీచర్లు వద్ద నుంచి తెలుసుకొని పిల్లల భవిష్యత్తుని కాపాడాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ అలాగే పిల్లలు గొప్పగా చదువుకొని తల్లిదండ్రు లకు స్కూలుకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు అనంతరం విద్యార్థులు తింటున్న భోజన సదుపాయాలను రుచి చూసి పర్యవేక్షించారు . ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సీఐగా బాధ్యతలు స్వీకరించిన షేక్ గఫూర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఆర్పీఎస్ నాయకులు



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీలో నూతనంగా పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ గఫూర్ ని ఎంఆర్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ మారుడిపూడి సతీష్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు కంటిపాము డేవిడ్ రాజ్, కంటిపాము బోడకొండ, కంటిపాము సూరిబాబు, మంజేటి లోవరాజు, మారుడిపూడి లోకేష్, మంజేటి బాబురావు, ఎం. సంపత్, టీ. చిన్న, అలాగే ఎంఆర్పీఎస్ యూత్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన సిఐ గఫూర్ ప్రజలకు అందుబాటులో ఉండి మంచి పరిపాలన అందిస్తామన్నారు.

# కాశీపురం హైస్కూల్ లో అట్టహాసంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయ ఆత్మీయ సమావేశం



**దేవరాపల్లి, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం కాశీపురం హై స్కూల్ లో అట్టహాసంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయ ఆత్మీయ సమావేశం. నేడు కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3.0 తల్లిదండ్రుల ఉపాధ్యాయ ఆత్మీయ సమావేశం అట్టహాసంగా ఆర్భాటంగా ఆనందోత్సవాల మధ్య రాజేటి సుజాత ఆధ్వర్యంలో పేరెంట్స్ కమిటీ చైర్పర్సన్ ఆదిరెడ్డి వరలక్ష్మి అధ్యక్షతన,, సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి సారధ్యంలో గ్రామ పెద్దల ఆశీస్సులతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిగా మండల డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్ విచ్చేసి వివిధ పోటీల గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులను ప్రధానం చేసి,అనంతరం సరస్వతీ సేవా సంఘం కాశీపురం సౌభ్రాతృత్వంతో నెలకొల్పిన మంచినీటి ట్యాంక్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆదిరెడ్డి చిన్న కన్నబాబు, దేవుపల్లి వీరేష్,అక్కుతాత,అక్కు నాయుడు,బండారు దేముడు నాయుడు,చలుమూరి చంద్రమోహన్ మరియు పాఠశాలఉపాధ్యాయులు సుందరి మాధవి, నారాయణ, రాము సత్యవతి, పూర్ణిమ, ప్రకాష్ జమీమా, కళ్యాణి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# డివిజనల్ అభివృద్ధి అధికారి నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథిగా అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ సంబంధిత సుమారు 40 డిడిఓ ఆఫీసులు ప్రారంభోత్సవానికి సంసిద్ధం అయ్యాయి. జిల్లా కేంద్రం అనకాపల్లి నియోజకవర్గం అనకాపల్లి మండలంలోని కొత్తూరు లో నూతన డివిజనల్ అభివృద్ధి అధికారి (డిడిఓ) వారి నూతన కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ హాజరయ్యారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహమునకు పూల దండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డిడిఓ కార్యాలయంను ప్రారంభోత్సవం చేశారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంటుకు తొలగని చిక్కులు



**విశాఖపట్నం పతాకం న్యూస్:** స్టీల్ ప్లాంటు విషయంలో కేంద్రం సరైన నిర్ణయాలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్లాంటుకు సుమారు రూ.12 వేల కోట్ల సాయం చేసిన కేంద్రం పూర్తిస్థాయి సీఎండీని నియమించకుండా ఇన్‌చార్జి సీఎండీతో ఏడాది నుంచి ప్లాంటును నడుపుతోంది. పర్సనల్, ఆపరేషన్లు, కమర్షియల్, ప్రాజెక్టులు, ఫైనాన్స్ విభాగాలకు ఐదుగురు డైరెక్టర్లు ఉండాలి. కానీ ఇక్కడ ఇద్దరే ఉన్నారు. పర్సనల్ డైరెక్టర్ పోస్టు ఖాళీగా ఉంది. ఆపరేషన్ల డైరెక్టర్ లేరు. ఆర్థిక ఇబ్బందులో ఉన్న సంస్థను గాడిలో పెట్టాల్సిన ఫైనాన్స్ డైరెక్టర్ కూడా లేరు. కమర్షియల్ డైరెక్టర్‌కే ప్రాజెక్టు విభాగం అదనంగా ఇప్పించారు. ఇది నిబంధనలకు విరుద్ధమైనా కొనసాగిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్టీల్‌ప్లాంటును గాడిలో పెట్టాలని, లాభాల బాటలోకి తీసుకురావాలని భారీసాయం చేశాయి. కానీ ఆ నిధులు సక్రమంగా సద్వినియోగం కావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. అవసరానికి మించి భారీగా రా మెటీరియల్ ఆర్డర్ పెడుతున్నారని కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో నాణ్యత లేని కోక్ వినియోగించడం వల్ల వైజాగ్ స్టీల్ ఉత్పత్తుల్లో ప్రమాణాలు తగ్గిపోయి, కంపెనీలకు వెళ్లిన సరకు వెనక్కి తిరిగి వస్తోంది. స్టీల్ ఉత్పత్తుల నాణ్యతను పరిశీలించాల్సిన క్వాలిటీ కంట్రోల్ హెడ్ పోస్టు కూడా చాలాకాలంగా ఖాళీగా ఉంది. దానిని కూడా భర్తీ చేయడం లేదు. ముఖ్యమైన, కీలకమైన అధికారులను నియమించడంలో తీవ్ర జాప్యం చేయడం వల్ల ప్లాంటుకు నష్టం జరుగుతోంది. తాము చెప్పిన మాట వినడం లేదని అత్యంత ముఖ్యమైన అధికారులను సైతం యాజమాన్యం సస్పెండ్ చేసి పక్కన పెడుతోంది. అర్హత, అనుభవం లేని వారికి బ్లాస్ట్ ఫర్నేస్ వంటి కీలక విభాగాలు అప్పగిస్తోంది.

# మాతృ, శిశు మరణాలపై సమీక్ష...



**అనకాపల్లి, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లాలో 2025 సెప్టెంబర్ నుండి నవంబర్ 4 వరకు జరిగిన మాతృ మరణాలు, 10 శిశు మరణాలు పై శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఎం. హైమావతి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ హైమావతి మాట్లాడుతూ విధుల పట్ల ఆలసత్వం వహించకుండా గర్భిణీ లను, చిన్నారుల మరణాలు లేకుండా చూడాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలను గుర్తించి వారికీ అండవలసిన సేవలు చేయాలనీ చెప్పారు. గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రులు లలో సుఖ ప్రసవం జరుగునట్లు చూసుకోవలసిందిగా సూచించారు. ఈ సమీక్షా సమావేశం లో డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీనివాసు, డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణరావు, డిఐఓ డాక్టర్ చంద్రశేఖర్ దేవ్, ఎస్ఓ రామచంద్ర రావు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు.

# పాడేరు ఘాట్ రోడ్డులో కర్రల లారీ బోల్తా



**పాడేరు, పతాకం న్యూస్:** పాడేరు నుంచి మైదాన ప్రాంతానికి వెళ్లే ఘాట్ రోడ్డులో కోమాలమ్మ పనుకు మలుపు వద్ద ఉదయం కర్రల లోడు లారీ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఎక్స్‌కవేటర్‌తో సంఘటన స్థలానికి చేరుకొని కర్రలను, లారీని పక్కకు తీయించారు. సుమారు మూడు గంటల అనంతరం వాహనాల రాకపోకలు యథావిధిగా సాగాయి.

# కొత్త కళాశాలల్లో పీజీ ఫీజులు ఖరారు : మంత్రి సత్యకుమార్



**అమరావతి, పతాకం న్యూస్:** కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ ఏడాది జరగనున్న పోస్ట్ గ్రాడ్యుయేషన్(పిజి) ప్రవేశాలకు ఫీజులను రాష్ట్రప్రభుత్వం నిర్ధారించిందని వైద్య,ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ప్రభుత్వ కోటా సీట్లకు రూ.30 వేలు, సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్లకు రూ.9 లక్షలు, ఎన్ఆర్ఐ సీట్లకు రూ.29 లక్షలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించారని ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 ఏడాదిలో ఐదు కొత్త ప్రభుత్వ వైద్యకళాశాలల్లో నాలుగు కోర్సుల్లో 60 పిజి ప్రవేశాలకు భారత వైద్య మండలి (ఎన్ఎంసి) అనుమతి ఇచ్చిందని తెలిపారు. రాజమండ్రి, నంద్యాల కళాశాలల్లో 16, విజయనగరం, మచిలీపట్నం కళాశాలల్లో 12, ఏలూరు కళాశాలలో 4 పిజి చొప్పున పిజి ప్రవేశాలు జరుగుతాయని పేర్కొన్నారు.

# సర్వే అధికారి ఇంట్లో కిలోల కొద్దీ బంగారం.. ఆస్తులు చూసి నివ్వెరపోయిన అధికారులు




**రంగారెడ్డి జిల్లా, పతాకం న్యూస్:** రంగారెడ్డి జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) కె.శ్రీనివాసులుపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదైంది. ఈ ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయనపై కేసు నమోదు చేసి, ఏకకాలంలో పలుచోట్ల దాడులు నిర్వహించారు. శ్రీనివాసులు నివాసం, కార్యాలయంతో పాటు బంధువులు, బినామీల ఇళ్లు సహా మొత్తం 6 ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. ఈ తనిఖీల్లో భారీగా అక్రమాస్తులు బయటపడినట్లు ఏసీబీ డీజీ చారు సిన్హా ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని మైహోమ్ భూజాలో ఒక ఫ్లాట్, నారాయణపేట జిల్లాలో రైస్‌మిల్లు, మూడు ఇళ్ల ప్లాట్లు, మహబూబ్‌నగర్‌లో నాలుగు ప్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. అంతేకాకుండా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాల్లో 11 ఎకరాల చొప్పున వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. రాయదుర్గంలోని శ్రీనివాసులు నివాసంలో జరిపిన సోదాల్లో రూ.5 లక్షల నగదు, 1.6 కిలోల బంగారు ఆభరణాలు, 770 గ్రాముల వెండి వస్తువులను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. ఆయనకు రెండు కార్లు ఉన్నట్లు కూడా గుర్తించారు. ఈ స్థిరాస్తుల మార్కెట్ విలువ, డాక్యుమెంట్లలో చూపిన విలువ కంటే చాలా రెట్లు అధికంగా ఉంటుందని డీజీ వెల్లడించారు. శ్రీనివాసులుపై గతంలోనూ పలు ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారన్న ఆరోపణలపై గతేడాది సెప్టెంబరులో నమోదైన కేసులో కూడా ఆయన నిందితుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జి ఏడీగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలో గురువారం ఉదయం ప్రారంభమైన సోదాలు రాత్రి 7 గంటల వరకు కొనసాగాయి. అధికారులు కీలకమైన భూ రికార్డులు, కంప్యూటర్, పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు.

# రోలుగుంట జెడ్పిహెచ్ఎస్‌లో మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0



**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రోలుగుంటలో మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి.వి. శేషగిరిరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు,ఎస్.ఎం.సి సభ్యులు,విద్యార్థులు,తల్లిదండ్రుల సమక్షంలో ఆహ్లాదభరితమైన వాతావరణంలో సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి,ప్రధాన ఆహ్వానితులుగా ఎం.డి.ఓ వి. నాగేశ్వరరావు, ఆత్మీయ అతిథులుగా స్కూల్ కమిటీ చైర్మన్ కొయ్య సత్తిబాబు, గౌరవ అతిథిగా మండల విద్యాశాఖ అధికారి పి. జగ్గారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మెగా పేరెంట్స్ మీటింగ్ యొక్క ప్రాధాన్యం, విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దడంలో తల్లిదండ్రుల పాత్రను వివరించారు.

స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతపై మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ పాఠశాల మధ్య తేడా నాటుకోడికి బ్రాయిలర్ కోడికి ఉన్నంత తేడా లాంటిది అని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి ఉత్తమ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే బహిరంగ మలవిసర్జన ఒక సాంఘిక దురాచారం అని పేర్కొంటూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎం.డి.ఓ వడ్డాది నాగేశ్వరరావు మాట్లాడుతూ,విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలసి పనిచేయాలని సూచించారు. సాంకేతిక ప్రపంచంలో పిల్లలను ముందుకు నడిపించేందుకు ప్రోత్సహించాలి,ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# విద్యార్థులకు విద్య తో పాటు నైతిక విలువలు నేర్పించాలి: ఎమ్మెల్యే కోళ్ళ




**కొత్తవలస, పతాకం న్యూస్:** విద్యార్థులకు విద్య తో పాటు నైతిక విలువలు నేర్పించాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి హితవు పలికారు. కొత్తవలస జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ 3.0 మీటింగ్ లో ఆమె ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు

విద్యార్థుల భవిష్యత్తు కోసమే మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 మీటింగ్ అని విద్యాభివృద్ధి బాధ్యత కేవలం పాఠశాల ఉపాధ్యాయులదే కాకుండా తల్లిదండ్రులది కూడా ప్రధాన భూమిక పోషించాలన్నారు పోషించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలంటే చిన్నచూపు వద్దని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చి మట్టిలో మాణిక్యాలను వెలికి తీద్దామని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం సమున్నత లక్ష్యంతో ప్రభుత్వం ఈరోజు నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ - టీచర్స్ 3.0 మీటింగ్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజయవంతం చెయ్యడం చాలా సంతోషమని అన్నారు . పాఠశాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే పేరెంట్స్ కమిటీలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలన్నారు.పాఠశాలలో సాధించిన ప్రగతి విద్యార్థుల అభ్యున్నతికి ఈ పేరెంట్స్ టీచర్స్ మెగా ఈవెంట్లు దోహదపడతాయని తెలిపారు. పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.అనంతరం ఎంపీడీఓ రమణయ్య విద్యార్థులతో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు ప్రతిజ్ఞ చేయించారు.విద్యా విలువలను పెంపొందించేందుకు చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ఇప్పించామని.. తల్లికి చెప్పలేని పనిని ఎప్పుడూ చేయకూడదని చాగంటి చెప్పారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, పీఏసీఎస్ చైర్మన్ కోళ్ల వెంకటరమణ (శ్రీను), ప్రధాన కార్యదర్శి కనకాల శివ, ఉపాధ్యక్షులు ,బొబ్బిలి అప్పారావు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు సమాజానికే హానికరం

### విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి



**రాజాం, పతాకం న్యూస్:** మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ వంటి వాటితో సమాజానికి ముప్పు కలుగుతోందని, వాటి మనుగడ, ఉనికిని పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతీ పౌరునిపై ఉందని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. రాజాం పోలీసుస్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్ తదితర వాటిపై ప్రజల్లో విస్తృతస్థాయిలో అవగాహన కల్పించేందుకు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు పోలీసు సిబ్బంది సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. బంగారు భవిష్యత్ కలిగిన యువత చెడు మార్గంలో పయనించకూడదన్న లక్ష్యంతో ఈ సైకిల్ యాత్రను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా మన పిల్లలు, ఇరుగుపొరుగువారెవరూ ఈ మహమ్మారి బారిన పడకూడదని, సమాజానికి చేటు చేస్తున్న ఏ నేరగాళ్లను ఉపేక్షించకూడదని, పౌరులంతా బాధ్యతాయుతంగా మెలిగి అలాంటి వారిని కట్టడి చేయాల్సి ఉందన్నారు. ఇటీవల సైబర్ క్రైమ్ బాగా పెరిగిపోయిందని, సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నవారిలో ఎక్కువ మంది అధిక విద్యావంతులైన డాక్టర్లు, ఇంజనీర్లు, ఇతర అధికారులు, రిటైర్డ్ అధికారులు ఉండడం దురదృష్టకరమన్నారు. ఫేక్ ఫోన్‌కాల్స్ వచ్చినప్పుడు ఆందోళనకు గురికాకుండా తక్షణం సమీపంలోని పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు. డీఐజీ వెంట ఏఎస్పీ సౌమ్యలత, చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు, సీఐ అశోక్‌కుమార్ ఉన్నారు.

# గవర్నర్‌కు విరాళాలు అందజేసిన పెన్షనర్స్



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** ఈ నెల 7 న రక్షణ దళాల ఫ్లాగ్ డే సందర్భంగా ఫండ్ సేకరణ నిమిత్తము ఎపి పంచాయతీ రాజ్,రూరల్ డెవలప్మెంట్ ఇంజనీరింగ్ శాఖ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు విరాళములు సేకరించారు. మొత్తము రూ.27,500లు డ్రాఫ్ట్ రూపములో గవర్నర్ వారి కార్యాలయం "లోక్ భవన్"లో జాయింట్ సెక్రటరీ కి శుక్రవారం రాష్ట్ర సంఘం అధ్యక్షులు టి.ఎమ్.బి.బుచ్చిరాజు, జనరల్ సెక్రటరీ ఉప్పలపాటి .కూర్మారావు,వైస్ ప్రెసిడెంట్ ఎమ్.వి.రంగాచార్యులు కలిసి అందజేశారు. దేశంకోసం పనిచేస్తున్న సైనికుల సంక్షేమం కోసం స్వచ్ఛందముగా దేశభక్తితో విరాళాలు అందించిన పెన్షనర్స్ స్ఫూర్తిని జాయింట్ సెక్రటరీ ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థులు తల్లితండ్రుల ఆత్మీయ సమావేశం

**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లంబసింగి గ్రామంలో ప్రైమరీ స్కూల్ పిటి ఏం 3.ఓ బడి వికసిత్ ఆంధ్రకు మలుపు కార్యక్రమం ఈ క్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లమ్మసింగి లో అధ్యాపకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంనికి పాఠశాల ప్రధానచర్యులు మరియు వారి సహచర ఉపాధ్యాయులు విద్యాకామిటి చెర్మన్ అలాగే విద్యారిని విద్యార్థుల తల్లి తండ్రులు, గ్రామ పెద్దలు సర్పంచ్, ఎంపీటీసీ వార్డ్ మెంబర్స్ పెద్ద సంఖ్యలో హాజరయ్యారు కార్యక్రమం లో విద్యార్థులు తల్లితండ్రులని ఉద్దెయంచి ఐ టి డి పి ఇంచార్జ్ విమహేంద్ర పిల్లల ఉన్నత భవిష్యత్తు కొరకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి కృషి చేయాలని ఆయన అన్నారు కార్యక్రమం అనంతరం పిల్లలు ఆటపాఠాలు, అలాగే పిరమేడ్స్ కార్యక్రమంలను ప్రదర్శించటం జరిగింది

## పలాస-కాశీబుగ్గ జంట

# పట్టణాల్లో ట్రాఫిక్ సమస్య



**పలాస, పతాకం న్యూస్:** పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో ట్రాఫిక్ సమస్య జఠిలమవుతోంది. స్థలాలు లేకపోవడంతో పార్కింగ్‌కు అగచాట్లు తప్పడం లేదు. వాహనాల సంఖ్యతోపాటు జనాభా పెరిగినారోడ్లు విస్తరించడంలేదు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా రోడ్లు లేకపోవడంతో రద్దీ పెరిగితే ట్రాఫిక్ స్తంభించిపోతోంది. జంటపట్టణాలు వాణిజ్యపరంగా విస్తరిస్తున్నాయి. కానీ అందుకు తగ్గట్టుగా వసతులు మాత్రం సమకూరడంలేదు. ప్రధానంగాపార్కింగ్ స్థలాలు లేకపోవడంతో వాహనచోదకులు అవస్థలుపడుతున్నారు. ఈనేపథ్యంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు జీటీ రోడ్డులో రోడ్డులో సెంట్రర్ పార్కింగ్ ఏర్పాటుచేశారు. ఈ మార్గంలో ప్రధానంగా మూడు రోడ్ల జంక్షన్, రైల్వేగేటు, ఆర్టీసీ కాంప్లెక్స్, ఇందిరా చౌక్‌ల వద్ద వాణిజ్య సముదాయాలు, హొటళ్లు, ఆస్పత్రులు, లాడ్జీలు, కళ్యాణమండపాలు ఎక్కువగా ఉన్నాయి.చాలాచోట్ల సెట్ బ్యాక్, పార్కింగ్, రిజర్వ్ స్థలాలు లేవు. ఆపై పశువుల సంచారం అధికంగా ఉండడంతో జంట పట్టణాలు అంటేనే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీలో 64 వేలు జనాభా నివసిస్తున్నారు. అనధి కారికంగా లక్షవరకూ ఉండే అవకాశముంది. రోజుకు సగటున జంట పట్టణాల్లోకి మూడు నుంచి నాలుగు వేల వరకూ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దాదాపు 30 వరకూ వాణిజ్య సముదాయాలు ఉన్నాయి. దీంతో వాహనాల తాకిడి అధికంగా ఉంటోంది.కానీ పార్కింగ్ స్థలాలు కేవలం నాలుగు మాత్రమే ఉన్నాయి. దీంతో వాహనచోదకులు జీటీ రోడ్డు మధ్యలో, పాత బస్టాండ్ ప్రాంగణంలో, సంతప్రాంగణంలో వాహనాలను పార్కింగ్‌చేయాల్సివస్తోంది. వాణిజ్య సముదాయాల ఎదుట అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతుండడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతోంది. ప్రతిశుక్రవారం వారపు సంత జరుగుతోంది. ఆ సమయంలో వాహనాలను అడ్డదిడ్డంగా నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమ స్యలు తలెత్తుతున్నాయి.

# అత్యంత వైభవంగా ప్రకృతి రైతుల పంటల మేళా




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** అత్యంత వైభవంగా ప్రకృతి రైతుల పంటల మేళా ప్రారంభం అయింది అని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఉదయం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రకృతి పంటల మేళాను ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వారాహి ఫెడరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హలో వైజాగ్, టెర్రస్ గార్డెన్ గ్రూప్ లు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ, అగ్రి డిఎన్ఎ వెంచర్స్ సంస్థల నేతృత్వంలో నిర్వహిస్తున్న మేళాను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ప్రకృతి ఆధారంగా పండిన పంటలను ఆహారంగా తీసుకుందాం అని కోరారు. నగరాన్ని మిద్దె తోటల నగరంగా తీర్చి దిద్దడం మన బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం అని వివరించారు. ఆర్గానిక్ పంటలతోనె ఆరోగ్యం సాధ్యం అని వివరించారు. రైతు సాధికారత సంస్థ ఉత్తరాంధ్ర ఎక్జీక్యూటివ్ డైరెక్టర్ బాబూరావు నాయుడు మాట్లాడుతూ తమ సంస్థ ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం కోసం రైతులతో కలిసి పని చేయడం జరుగుతుంది అని వివరించారు. ఈ మేళా లో భాగంగా ఏర్పాటు చేసిన థింసా నృత్యం, కట్టె గానుగ, బుద్దుడు, అల్లూరి సీతారామరాజు, బిర్సా ముండా విగ్రహాలు, పుంగనూరు ఆవులు, కుమ్మరి సారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నయన, జివిఎంసి అడిషనల్ కమిషనర్ రమణమూర్తి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరి రామకృష్ణ, భారతీయ కిసాన్ సంఘం జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, ప్రకృతి రైతులు పిఎల్ఎన్ రాజు, ఎన్ నరేంద్ర, రిషి, మేంగో మేన్ అప్పాజీ తదితర ప్రకృతి రైతులు పాల్గొన్నారు.

## శ్రీశైలం డ్యాంకు పొంచి ఉన్న పెను ప్రమాదం.. డ్యాం దిగువన భారీ గొయ్యి!



**శ్రీశైలం, పతాకం న్యూస్:** కృష్ణానదిపై నిర్మించిన శ్రీశైలం డ్యాం భద్రతకు పెను ముప్పు పొంచి ఉందని నిపుణుల కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. డ్యాం దిగువన ప్లంజ్‌పూల్‌లో భారీ గొయ్యి ఏర్పడటంతో ఆనకట్ట భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని హెచ్చరించింది. ఈ ఏడాది జూన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ, తాజాగా నిర్వహించిన అండర్ వాటర్ పరిశీలన అనంతరం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. డ్యాం నుంచి విడుదలయ్యే నీటి ప్రవాహ వేగానికి ప్లంజ్‌పూల్‌లో 35 నుంచి 45 మీటర్ల లోతైన గొయ్యి ఏర్పడినట్లు కమిటీ గుర్తించింది. డ్యాం అప్రాన్ (కాంక్రీట్ పునాది) ముగిసిన 15 మీటర్ల తర్వాత మొదలైన ఈ గొయ్యి, సుమారు 150 మీటర్ల వరకు విస్తరించింది. దీనివల్ల డ్యాం అప్రాన్‌కు తీవ్ర ముప్పు వాటిల్లింది. అప్రాన్ కింద 4 మీటర్ల లోతైన రంధ్రం ఏర్పడి, అది డ్యాం వైపు 14-15 మీటర్ల వరకు విస్తరించింది. దీంతో అప్రాన్‌లోని సగభాగం ఎలాంటి ఆధారం లేకుండా గాల్లో వేలాడుతున్నట్లు నిపుణులు తేల్చిచెప్పారు. డ్యాం పునాదుల కంటే ఎక్కువ లోతులో ఈ గొయ్యి ఉండటం అత్యంత ఆందోళన కలిగించే విషయం. 2018లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ అధ్యయనంలో గొయ్యి లోతు 32 మీటర్లు ఉండగా, ఇప్పుడు అది 45 మీటర్లకు చేరడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. అప్రాన్ రక్షణ కోసం ఏర్పాటు చేసిన 62 స్టీల్ సిలిండర్లలో చాలావరకు దెబ్బతిన్నాయని, ఐదు సిలిండర్లు ఇప్పటికే వరదల్లో కొట్టుకుపోయాయని నివేదికలో పేర్కొన్నారు. విశాఖకు చెందిన సీలైన్ ఆఫ్‌షోర్ డైవింగ్ సంస్థ సహకారంతో జరిగిన ఈ అధ్యయనం తర్వాత, డ్యాంకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని నిపుణుల కమిటీ గట్టిగా సిఫార్సు చేసింది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది.

## స్వర్ణముఖి నదికి పోటెత్తిన వరద



**నెల్లూరు, పతాకం న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో స్వర్ణముఖి నదికి వరద పోటెత్తింది. ముఖ్యంగా గూడూరు డివిజన్‌లో ఎడతెరిపిలేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాకాడు మండలం స్వర్ణముఖి నది బ్యారేజ్‌కి భారీగా వరద నీరు చేరుతోంది. దీంతో ఇరిగేషన్ అధికారులు 13 గేట్లు ఎత్తి వేసి.. 23 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. వాకాడు, కోట మండలాల్లో సముద్రపు అలలు ఎగిసి పడుతున్నాయి. వాకాడు మండలం సముద్ర తీర ప్రాంతాలైన దుగ్గరాజ పట్నం పంచాయతీ- కొండూరు పాలెం మధ్య రోడ్డు పై వరద నీరు పొంగిపొర్లుతోంది. రోడ్డు కోతకు గురికావడంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపు 300 కుటుంబాలు ఉన్న మత్స్యకార గ్రామం కొండూరు పాలెం జలదిగ్బంధంలో చిక్కుకుంది. పంచాయతీ మోటర్ వైర్లు నీట మునిగి పోవడంతో తాగునీరు సరఫరా నిలిచిపోయింది. అయితే, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## పరకామణి చోరీ కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు



**అమరావతి, పతాకం న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి చోరీ కేసులో లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకోవడం చిన్న విషయమేమీ కాదని హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితుడు రవికుమార్ దాఖలు చేసిన అప్పీల్‌పై ధర్మాసనం నిన్న విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా, సతీష్‌కు సంబంధించిన కేసు లోక్ అదాలత్‌లో రాజీకి అవకాశం లేదని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును ధర్మాసనం సమర్థించింది. "సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో తప్పేముంది? అది కేవలం ప్రాథమిక అభిప్రాయం మాత్రమే" అని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఆలయాల ప్రయోజనాలను కాపాడటంలో కోర్టులే మొదటి సంరక్షకులుగా వ్యవహరిస్తాయని ధర్మాసనం స్పష్టం చేసింది. పరకామణి చోరీ వంటి తీవ్రమైన కేసులో రాజీ కుదుర్చుకోవడాన్ని తేలికగా తీసుకోలేమని అభిప్రాయపడింది. అనంతరం, రవికుమార్ దాఖలు చేసిన అప్పీల్‌పై తదుపరి విచారణను ఈనెల 11వ తేదీకి వాయిదా వేసింది.

# యథేచ్ఛగా గంజాయి రవాణా, అమ్మకాలు

### పోలీసులు కేసులు, అరెస్టులు చేస్తున్నా ఆగని దందా.. మత్తుకు బానిసవుతున్న యువత



**కాకినాడ, పతాకం న్యూస్:** 2023 ఆగస్టు 16న గంజాయి మత్తులో ఉన్న ఇద్దరు యువకులు కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో హల్‌చల్ చేశారు. ఒపి లేకుండా వైద్యం ఎందుకు చేయరంటూ సిబ్బందిపై దాడి చేశారు. అవుట్ పోస్ట్ పోలీసులు వారిని అదుపు చేసే ప్రయత్నం చేసినా ఆగలేదు. చివరికి సోదా చేయగా వారి వద్ద కత్తులు, గంజాయి బయటపడడం అప్పట్లో చర్చనీయాంశమైంది.

-ఈ ఏడాది జూన్‌లో పెద్దాపురంలో జరిగిన మరిడమ్మ జాతరలో గంజాయి బ్యాచ్ హల్‌చల్ చేసింది. జాతర సందర్భంగా డ్యాన్స్ ప్రోగ్రాంను నిర్వహించగా అక్కడికి వచ్చిన కొందరు గంజాయి, మద్యం మత్తులో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఇరుగ్రూపులూ రక్తం కారేలా కొట్టుకున్నాయి. పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు.

గత ప్రభుత్వ హయాంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనూ పరిస్థితిలో పెద్దగా మార్పులేదు. 'గత పాలకులు కాకినాడ స్మార్ట్ సిటీని డ్రగ్స్ సిటీగా మార్చేశారు. మేము అధికారంలోకొస్తే గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతాం' అని గతేడాది మే నాలుగున జరిగిన కాకినాడ ప్రజాగళం సభలో టిడిపి అధినేత చంద్రబాబు చెప్పుకొచ్చారు. సంత చెరువు సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. నేడు అధికారంలోకొచ్చి ఏడాదిన్నర అయినా గంజాయికి అడ్డుకట్ట పడలేదు. 'గత ప్రభుత్వంలో మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకాయి. వీటిని నివారించాలి. యువతను గంజాయి మత్తు నుంచి బయటకు తీసుకురావాలి. మాదకద్రవ్యరహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించాలి' గతేడాది ఆగస్టు 15న జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్న మాటలివి. అయితే, ఇప్పటికీ గంజాయి మాఫియా రెచ్చిపోతోందనే విమర్శలు ఉన్నాయి. ఇందుకు పాలకపక్షంలోని కొందరి అండదండలే కారణమని ప్రచారం జరుగుతోంది. విశాఖ, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతోంది. అక్కడ నుంచి జిల్లాలోకి అక్రమంగా గంజాయి రవాణా అవుతోంది. ముఖ్యంగా ఒడిశా, అల్లూరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఎక్కువగా వస్తోంది. మారేడుమిల్లి, రంపచోడవరం మీదుగా జగ్గంపేటకు గంజాయి రావాణా సాగుతోంది. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా ఎగుమతి అవుతోంది. పోలీసులు నిఘా పెట్టి అరెస్టులు చేస్తున్నా గంజాయి రవాణా మాత్రం ఆగట్లేదు. జిల్లా కేంద్రం కాకినాడ స్మార్ట్ సిటీలోనూ గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత, విద్యార్థులనే గంజాయి మాఫియా టార్గెట్ చేసుకుంటోంది. ఒంటరిగా, జులాయిలా తిరిగే యువకులను రవాణాకు ఉపయోగించుకుంటోంది. గంజాయిని చిన్నచిన్న పొట్లాలు, లిక్విడ్, చాక్లెట్లుగా మార్చి యువతకు, విద్యార్థులకు అమ్ముతున్నారు. ఎక్కువగా ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల యువతనే వీరు లక్ష్యంగా చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. జిల్లాలోనే ఓ ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పోలీసులకు చిక్కారు. రాజకీయ పలుకుబడితో కేసు నుంచి వారు తప్పించుకున్నారు.

ఇలాంటి ఘటనలు జిల్లాలో తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు జిల్లాలో వివిధ స్టేషన్ల పరిధిలో 41 గంజాయి కేసులు నమోదయ్యాయని జిల్లా పోలీసులు తెలిపారు. గంజాయి సరఫరా చేసే వారిని, కొనుగోలు చేసేవారిని, మధ్యవర్తులను గుర్తించి 140 మందిని అరెస్టు చేశామని చెప్పారు వీరి నుంచి 34 వాహనాలను సీజ్ చేశామని, సుమారు రూ.1.25 కోట్ల విలువైన 2,163 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

2022 నుంచి జిల్లాలో 21 పోలీస్ స్టేషన్ల పరిధిలో పట్టుబడ్డ సుమారు రూ.4 కోట్ల విలువైన గంజాయిని ఇటీవల ఎస్‌పి జి.బిందు మాధవ్ ఆధ్వర్యంలో పోలీసులు ధ్వంసం చేశారు. 8,274.45 కిలోల డ్రై గంజాయి, 555 గ్రాముల లిక్విడ్ గంజాయి, 15 ఎండిఎంఎ మాత్రలను జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ నిర్వీర్యం చేసింది.

## ఎల్ఆర్ఎస్‌కు 15598 దరఖాస్తులు..ప్రభుత్వానికి రూ.127 కోట్ల రాబడి

**కాకినాడ, పతాకం న్యూస్:** అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణకు ఉమ్మడి జిల్లాలో భారీగా దరఖాస్తులు వెల్లువెత్తుతు న్నాయి. ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ పథకానికి అంచనాలకు మించిన స్పందన వ్యక్త మవుతోంది. అనధికార లేఅవుట్ల క్రమ బద్ధీకర ణకు భారీగా దరఖాస్తులు వెల్లువెత్తుతు న్నా యి. ఇప్పటి వరకు 15,598 దరఖాస్తులు పోటెత్తాయి. దీన్ని బట్టి గత వైసీపీ సర్కారు హయాంలో ఏ స్థాయిలో అక్రమ లేఅవుట్లు పురుడు పోసుకున్నాయో అర్థం చేసుకోవచ్చు. మరో పక్క వచ్చిన ఎల్ఎఆర్ఎస్ దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.127 కోట్ల వరకు రాబ డి రానుంది. అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లాలో 7,390 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రావ డం విశేషం. వచ్చే నెల వరకు గడువు ఉండ డంతో వీటి సంఖ్య మరింత పెరగనుంది. రాష్ట్రప్రభుత్వం ఈ ఏడాది జూలైలో లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకాన్ని (ఎల్ఆర్ఎస్) ప్రవేశ పెట్టింది. అనుమతుల్లేకుండా వేసిన లేఅవుట్లను ఈ పథకం ద్వారా క్రమబద్ధీకరిం చుకునే అవకాశం కల్పించింది. దీంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేలల్లో దరఖాస్తులు పోటెత్తుతున్నాయి. వాస్తవా నికి 2014-2019 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పథకాన్ని తెచ్చింది. ఆ తర్వాత గడువు ముగియడంతో నిలిపివేసింది. అప్పట్లో వచ్చిన దర ఖాస్తుల్లో 65 శాతం వరకు పరిష్కరించింది. గత వైసీపీ ప్రభుత్వంలో మళ్లీ అనుమతులు తీసుకోని అక్రమ భవనాలు, లేఅవుట్లు భారీగా పెరిగాయి. అప్పటి అధికార పార్టీ నేతలు, వారి అనుచరులు ఎక్కడికక్కడ అక్రమ లేఅవుట్లు వేసి విక్రయించి కోట్లు గడిం చారు. ఇవన్నీ తెలిసినా అధికారులు పట్టించు కోలేదు. అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం రూరల్, కొవ్వూరు, నిడద వోలు, రాజానగరం, కాకినాడ రూరల్ నియోజక వర్గాల్లో ఈ తరహా లేఅవుట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. అనధికార లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేసిన వారు ఇళ్లు నిర్మించుకునేందుకు అవకాశం లేదు. దీంతో వారంతా లబోది బోమన్నారు. ప్రభుత్వం మారాక వీటిపై అధ్యయనం చేయా లని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఎల్ఆర్ఎస్ ద్వారా వీటి క్రమబద్ధీకర ణకు ప్రభు త్వం అవకాశం కల్పించింది. ఈ ఏడాది జూన్ 30కి ముందు వేసిన లేఅవుట్లను



ఈ పథకం కింద క్రమబద్ధీకరించు కోవడానికి ప్రభుత్వం అనుమతి జారీ చేసింది. 2014- 2019లో అప్పటి టీడీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎల్ఆర్ఎస్‌లో నిర్దే శించిన బేసిక్ ధరలనే ఇప్పుడు నిర్ణయిం చారు. ఎల్ఆర్ ఎస్ అపరాధ రుసుముల కింద ప్లాట్ విస్తీర్ణం చదరపు మీటర్లలో 100 వరకు ఉంటే రూ.200,100-300 ఉంటే రూ.400, 300-500 వరకు రూ.600, 500పైన రూ.750 వరకు వసూలుకు నిర్ణయించారు. లేఅవుట్‌లో 10శాతం ఓపెన్ స్పేస్ లేకపోతే జరిమానాతో పాటు ఈ ఏడాది జూన్ 30వ తేదీ నాటికి ఆ భూమి బేసిక్ విలువలో ఓపెన్ స్పేస్ ఛార్జీల కింద 14 శాతం చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించింది. క్రమబ ద్ధీకరణ కింద ఫీజులు 45 రోజుల్లోగా చెల్లిస్తే 10 శాతం, 90 రోజుల్లోగా చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ప్రకటించింది. జూలైలో పథకాన్ని ప్రవేశపెట్టగా అక్టోబరు వరకు ప్రభుత్వం గడువిచ్చింది. తిరిగి వచ్చే నెల జనవరి 23వరకు పొడిగించింది.

## గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి

**అమరావతి, పతాకం న్యూస్:** తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాల్సిందిగా చంద్రబాబును ఆయన ఆహ్వానించారు. శుక్రవారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా ఈ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఈ సదస్సును ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో నిర్వహిస్తున్నామని చంద్రబాబుకు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అధికారికంగా ఆహ్వానాన్ని అందించిన కోమటిరెడ్డి, సమ్మిట్ ప్రాధాన్యతను ముఖ్యమంత్రికి తెలియజేశారు.



# దిండ్లు, దుప్పట్లను సరిగా శుభ్రం చేయట్లేదా?

## క్లీన్ చేయకపోతే దరి చేరనున్న అనారోగ్య సమస్యలు

మరచిపోవడం, పట్టించుకోకపోవడం, వేరేవి లేకపోవడం ఇలా రకరకాల కారణాలతో పరుపు, దుప్పటి, బొంత, తలగడ, కవర్ల శుభ్రత విషయంలో చాలా మంది అశ్రద్ధగా ఉంటారు. నెలల పాటు మార్చకుండా వాటినే ఉపయోగిస్తుంటారు. దీనివల్ల వాటిపై దుమ్ము-ధూళి, చెమట, లాలాజలం, చర్మం, మృతకణాలు, నూనెలు, చుండ్రు పేరుకుపోతాయి. దీంతో వీటి నుంచి దుర్వాసన వస్తుంది. ఇది సూక్ష్మజీవులు, క్రిమికీటకాలు పెరగడానికి కారణమవుతుంది. కొందరు ఏళ్ల పాటు ఒకే తలగడను కనీసం.. పిల్లో కవర్ కూడా లేకుండా వాడుతుంటారు. ఇలా చేయడం వల్ల పలు చర్మ సంబంధ రుగ్మతలు, అలర్జీలు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలు, కొన్ని లైంగిక వ్యాధులు వస్తాయంటున్నారు నిపుణులు. నిద్ర లేమికి ఇది కారణమవుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో దిండ్లు, దుప్పట్లు ఎన్ని రోజులకు ఒకసారి ఉతకాలో ఇప్పుడు తెలుసుకుందాం!



దీర్ఘకాలంలో దిండుపై దుమ్ము, ఇతర అలర్జీ కారకాలు పేరుకుని బ్యాక్టీరియా వృద్ధికి దారి తీస్తాయని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అధ్యయనం పేర్కొంది. చిన్నపిల్లలు, వృద్ధులు ఆస్తమా బారినపడటానికి ఇది ఓ కారణమని తెలిపింది. మనం ఉపయోగించే పరుపులో పది మిలియన్?ల బ్యాక్టీరియా ఉంటుందంటున్నారు నిపుణులు. పరుపు జీవిత కాలంలో ఒక కిలో కంటే ఎక్కువ మృత చర్మకణాలు పేరుకుపోతాయని చెబుతున్నారు.

ఓ స్వచ్ఛంద సంస్థ జరిపిన అధ్యయనంలో టాయిలెట్ సీటు మీద కంటే పడక గదిలోని బెడ్ షీట్లు, దిండు కవర్లపైనే ఎక్కువ బ్యాక్టీరియా పేరుకుపోయినట్టు వెల్లడైంది. ఎక్కువ కాలం ఒకే తలగడను వాడటం వల్ల దాని ఆకృతి దెబ్బతిని మెడ, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయంటున్నారు నిపుణులు. పిల్లో కవర్?లపై గ్రామ్ పాజిటివ్ రాడ్‌లు, గ్రామ్ నెగటివ్ రాడ్‌లు, బాసిల్లి, గ్రామ్ పాజిటివ్ కోకి వంటి బ్యాక్టీరియా ఉన్నట్టు గుర్తించారని చెబుతున్నారు. వీటి వల్ల మొటిమలు, దద్దుర్లు, తామర, దురద వంటి ఇన్?ఫెక్షన్లు వస్తాయని హెచ్చరిస్తున్నారు. బెడ్‌షీట్లు, దిండు కవర్లను వారానికి ఒకసారైనా ఉతకాలంటున్నారు నిపుణులు. వాటిని తరచూ ఎండలో ఆరవేయాలని చెబుతున్నారు.

కొన్ని రకాల చర్మ వ్యాధులు, అనారోగ్యాలతో బాధపడే వారు క్రమం తప్పకుండా బెడ్?షీట్లు, పిల్లో కవర్?లను మారుస్తూ ఉండాలని సూచిస్తున్నారు. అందరూ వాడుకునేవి కాకుండా వారి కోసం ప్రత్యేకంగా కేటాయించడం మంచిదని సలహా ఇస్తున్నారు. అలర్జీలు ఉన్నవారు యాంటీ అలర్జీ బెడ్‌షీట్లు, దిండు కవర్లు వాడితే మంచిదంటున్నారు.

కొంతమంది తమ పెంపుడు జంతువులను కూడా బెడ్? పైకి తీసుకురావడం, వారి పక్కనే పడుకోబెట్టుకోవడం చేస్తుంటారు. దీంతో వాటి వెంట్రుకలు, చర్మం మీద ఉండే బ్యాక్టీరియా, ఇతర క్రిములు బెడ్‌షీట్‌పై చేరే ప్రమాదం ఉందంటున్నారు. కాబట్టి సాధ్యమైనంత వరకు వాటిని పడకకు దూరంగా ఉంచాలని చెబుతున్నారు. ఒకవేళ తీసుకొచ్చినా రెండు రోజులకోసారి మార్చాలని సూచిస్తున్నారు.

ఆరోగ్యానికి నిద్రతో పాటు, పడకగది పరిశుభ్రతా ముఖ్యమే. పడుకుంటే నిద్రపట్టేంత శుభ్రంగా బెడ్?షీట్లు, దిండ్లు ఉండాలి. చర్మంపై దద్దుర్లు, అలర్జీలకు ఇవి మురికిగా ఉండడమే కారణం. దుప్పట్లను శుభ్రం చేసే క్రమంలో వేడినీళ్లను ఉపయోగిస్తే మంచిదంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల వాటిపై ఉండే క్రిములు, బ్యాక్టీరియా నశించడంతో పాటు మురికి త్వరగా పోతుందని చెబుతున్నారు. ఈ సమయంలో బెడ్?షీట్ నాణ్యతను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంటున్నారు. తక్కువ నాణ్యత ఉన్న బెడ్?షీట్లను మరీ ఎక్కువ వేడిచేసిన నీళ్లలో నానబెడితే పాడయ్యే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. అలాంటి వాటిని గోరువెచ్చని నీటిలో డిటర్జెంట్ పౌడర్ వేసి కాసేపు నానబెట్టి ఉతకాలని వివరిస్తున్నారు.

కొంతమంది త్వరగా మురికి పోవాలని, సువాసన రావాలని ఎక్కువగా డిటర్జెంట్ పౌడర్ వాడుతుంటారు. అయితే దీనిని తగిన మోతాదులో మాత్రమే ఉపయోగించాలంటున్నారు. అలాగే, ఉతికిన వాటిని ఎండలో ఆరేయాలని చెబుతున్నారు. అవి సరిగా ఆరకపోతే వాటి తడిదనం వల్ల బ్యాక్టీరియా, ఫంగస్ వృద్ధి చెందే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. ఇవి కూడా చర్మ, శ్వాస సంబంధిత వ్యాధులకు దారి తీస్తుందని తెలియజేస్తున్నారు.బయటి నుంచి వచ్చాక దుమ్ము-ధూళి చేరిన కాళ్లతోనే బెడ్?పైకి ఎక్కడం మానుకోవాలి. శుభ్రంగా స్నానం చేయడం, చేతులు-కాళ్లు కడుక్కొని డ్రస్ మార్చుకున్న తర్వాతే బెడ్?పై కూర్చోవడం ఉత్తమం. కొందరు బెడ్‌పై ఆహారం, స్నాక్స్ తినడం, కంచం కింద దిండు పెట్టుకునే అలవాటుంటుంది. దీంతో వాటిపై ఆహార అవశేషాలు పడతాయి. ఇలా చేయకుండా ఉండడమే మంచిదంటున్నారు.

# బొప్పాయిలో ఫేస్‌ప్యాక్ వేస్తే పెరగనున్న స్కిన్ గ్లో



బొప్పాయి చాలా మందికి ఈజీగానే దొరుకుతుంది. దీనిని తినడం వల్ల ఆరోగ్యంతో పాటు చర్మానికి కూడా చాలా మంచిది. మరీ ముఖ్యంగా చర్మ సమస్యల్ని దూరం చేయడంలో బొప్పాయి ముందుంటుంది. బొప్పాయిలో చర్మాన్ని మాయిశ్చరైజింగ్ చేసే గుణాలు ఉన్నాయి. దీనిని వాడడం వల్ల స్కిన్ బేబి స్కిన్‌లా కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. దీనికోసం ఏం చేయాలంటే.. బొప్పాయిలో విటమిన్స్ ఎక్కువగా ఉంటాయి. ఇందులో విటమిన్ ఎ, సి, ఇలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులోని విటమిన్ ఎ దెబ్బతిన్న చర్మ కణాలను రిపేర్ చేసి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్న బొప్పాయిని వాడడం వల్ల ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి ముడతలని తగ్గించి చర్మాన్ని యవ్వనంగా మారుస్తుంది. బొప్పాయిని చర్మానికి అప్లై చేస్తే చాలానే లాభాలు న్నాయి. దీని వల్ల చర్మం హైడ్రేట్ అవుతుంది. మొటిమలు, వాపు వంటి సమస్యలు దూరమవుతాయి. దీని వల్ల ముడతలు, ఫైన్‌లైన్స్ వంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తుంది. చర్మం యవ్వనంగా, కాంతివంతంగా మార్చేందుకు బొప్పాయి ఉపయోగపడుతుంది. స్కిన్‌టోన్ మెరుగ్గా చేస్తుంది. చికాకు, దురద, ఎరుపు వంటి చర్మ సమస్యలు దూరమవుతాయి. బొప్పాయిని రెగ్యులర్‌గా వాడితే బ్లాక్ హెడ్స్ తగ్గుతాయి. దీనిని ప్యాక్‌లా అప్లై చేస్తే మరీ మంచిది.

చర్మ రంగుని మార్చడానికి బొప్పాయి చాలా హెల్ప్ చేస్తుంది. పెరుగుతో కలిపి బొప్పాయిని వాడడం వల్ల చర్మ రంగు మారుతుంది.

పెరుగులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. దీనిని బొప్పాయితో కలిపినప్పుడు చర్మానికి చక్కని మెరుపుని అందిస్తుంది. ప్యాక్ కోసం.. 2 టేబుల్ స్పూన్ల పెరుగుని అరటీ స్పూన్ బొప్పాయి గుజ్జుతో కలపండి. దీనిని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల తర్వాత క్లీన్ చేయండి.

4 చెంచాలా బొప్పాయి గుజ్జు, నారింజ రసం అవసరం. ఈ రెండింటిని కలిపి మెత్తని పేస్టులా చేయాలి. ఇప్పుడు దీనిని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలానే ఉంచండి. ఆపై చల్లని నీటితో ముఖాన్ని క్లీన్ చేయండి. బొప్పాయి, నారింజలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీంతో సెబమ్ స్రావం కంట్రోల్ అవుతుంది. జిడ్డుని తగ్గిస్తుంది. విటమిన్ సి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది.

డ్రై స్కిన్ ఉన్నవారు బొప్పాయిని ఫేస్‌ప్యాక్‌లా వాడాలంటే 4 చెంచాల బొప్పాయి గుజ్జుని 2 చెంచాల పాలు, 1 చెంచా తేనెతో కలపండి. దీనిని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాలపాటు ఆరనివ్వండి. ఆ తర్వాత క్లీన్ చేయండి. దీని వల్ల చర్మం మెరుస్తూ అందంగా మారుతుంది. పాలు మంచి క్లెన్సర్‌లా పనిచేస్తాయి.

# తిరుమల కొండపై డ్రోన్ కలకలం... పోలీసుల అదుపులో ఎన్నారై భక్తులు



**తిరుపతి, పతాకం న్యూస్:** తిరుమల పుణ్యక్షేత్రంలో మరోమారు డ్రోన్ కెమెరా కలకలం సృష్టించింది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే కొండపైకి ఇద్దరు భక్తులు డ్రోన్‌ను తీసుకురావడం, దానిని యథేచ్ఛగా ఎగురవేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటన టీటీడీ భద్రతా వైఫల్యాన్ని మరోసారి ఎత్తిచూపింది.వివరాల్లోకి వెళితే... అర్జున్ దాస్, సులక్షణ దాస్ అనే ఇద్దరు ఎన్నారై భక్తులు తిరుమలకు డ్రోన్ కెమెరాను తీసుకువచ్చారు. అలిపిరి వద్ద ఉండే మూడంచెల భద్రతా తనిఖీ వ్యవస్థను దాటుకుని దీనిని కొండపైకి తీసుకెళ్లడం గమనార్హం. అనంతరం శిలాతోరణం సమీపంలో ఆ భక్తుడు డ్రోన్‌ను గాల్లోకి ఎగురవేశారు. దీనిని గమనించిన స్థానికులు, ఇతర భక్తులు వెంటనే టీటీడీ విజిలెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు.హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న విజిలెన్స్ అధికారులు డ్రోన్‌ను ఎగరేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిని ఇస్కాన్‌కు చెందిన ఎన్నారైలుగా గుర్తించారు. డ్రోన్ కెమెరాను స్వాధీనం చేసుకుని, అందులో రికార్డయిన దృశ్యాలను పరిశీలిస్తున్నారు. అనంతరం నిందితులను విచారణ నిమిత్తం పోలీసులకు అప్పగించారు.ఆగమశాస్త్రం ప్రకారం శ్రీవారి ఆలయంపై ఎలాంటి వస్తువులు, విమానాలు ఎగరడంపై పూర్తి నిషేధం ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా కూడా తిరుమలలో డ్రోన్లపై నిషేధం విధించారు. అయినప్పటికీ గతంలోనూ ఇలాంటి ఘటనలు పలుమార్లు జరిగాయి. పటిష్ఠమైన భద్రత ఉందని చెబుతున్నప్పటికీ, డ్రోన్లు, మొబైల్ ఫోన్లు ఆలయం వద్దకు చేరుతుండటంపై భక్తుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా టీటీడీ కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# విశాఖలో హెల్త్ సిటీ

## అందుబాటులోకి అన్ని రకాల శస్త్రచికిత్సలు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** పారిశ్రామిక, ఐటీ రాజధానిగా విశాఖ అభివృద్ధి చెందుతుంది. కూటమి ప్రభుత్వ సహకారంతో ఇక్కడ అత్యాధునిక వైద్యసేవలు ఎన్నో అందుబాటులోకి వస్తున్నాయి. సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా దాదాపు రూ.100 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులు, వైద్య సంబంధిత సేవలు విస్తృతం చేస్తున్నారు. ఫార్మాసిటీ, మెడ్‌టెక్ జోన్, హెల్త్‌సిటీ తదితరాలతో దేశంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. విశాఖ నగరం 'హెల్త్ హబ్'గా మారుతోంది. తొలిసారిగా హెల్త్ సిటీ ఏర్పాటు: ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న విశాఖ వైద్య విజ్ఞాన సంస్థతో పాటు అనేక ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. హనుమంతవాక కూడలి నుంచి ముడసర్లోవ రోడ్డు వరకు వరుసగా అన్నీ ఆసుపత్రులే. అదే చినగదిలి పరిధిలోని హెల్త్ సిటీ. రాష్ట్రంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన హెల్త్ సిటీ. ప్రస్తుతం వైద్య పర్యాటకాన్ని ఆకర్షిస్తోంది.

అధునాతన వైద్య పరికరాలు: రోగులు అత్యాధునిక చికిత్స కోసం బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఇకపై లేదు. ఎందుకంటే ఇక్కడే అన్నిరకాల శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వాటిలో గుండె, ఆర్థోపెడిక్, కీళ్ల మార్పిడి, సంతాన సాఫల్య పాటుగా రోబోటిక్ క్యాన్సర్ సర్జరీలు జరుగుతున్నాయి. ఇక్కడి ఆసుపత్రుల్లో అధునాతన వైద్య పరికరాలతో పాటు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు ఉన్నారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు 2006లో చినగదిలిలో హెల్త్‌సిటీ ఏర్పాటు చేశారు. దీనికి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఐఐసీ) దాదాపు 100 ఎకరాలు భూమిని కేటాయించింది. ప్రైవేటు ఆసుపత్రులు నెలకొల్పేందుకు మార్కెట్ ధర కంటే తక్కువకే స్థలాలు కేటాయించారు. అప్పట్లో ఎకరాకు రూ.2.4 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు తీసుకున్నారు. ప్రస్తుతం అక్కడ 18 ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి రోగులు వస్తుంటారు. అయితే మెరుగైన వైద్యం అందుతుందనే ఆశతో వెళ్తున్న రోగులను కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు దోచుకుంటున్నాయనే ఫిర్యాదులు ఉన్నాయి. శస్త్రచికిత్స చేయించుకుంటే వివిధ రుసుముల పేరిట జేబులు గుల్ల చేస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. హెల్త్‌సిటీలోని ఆసుపత్రుల్లో మొత్తం ఓపీ సేవల్లో 10 శాతం పేద, దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రజలకు ఉచితంగా సేవలు అందించాలి. పేదలకు ఉచితంగా 15 శాతం పడకలు చికిత్స అందించేందుకు కేటాయించాలి.

ప్రభుత్వ గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఉచిత చికిత్స అందించాలి. కొన్ని ఆసుపత్రుల్లో ఏపీఐఐసీ విధించిన ఈ నిబంధనలను పట్టించుకోవట్లేదని ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఇటీవలే విశాఖలో తొలి ప్రకృతి వైద్య కళాశాల నిర్మాణం చేపట్టారు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం 2016–17లో దీనికి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. 2026–27 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కానున్నాయి. బ్యాచిలర్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా సైన్సెస్ కోర్సులో 50 సీట్లను భర్తీ చేయనున్నారు. దీనికి అనుబంధంగా 50 పడకలతో ప్రకృతి ఆసుపత్రి ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. హనుమంతవాక దగ్గర విమ్స్ ప్రాంగణంలోని ప్రకృతి వైద్య కళాశాల పక్కనే 50 పడకల ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి నిర్మించారు. అందులో ఆయుర్వేద, యునానీ, హోమియో వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.




## నేడు విశాఖలో జరిగే చివరి వన్డేలో

# టీమిండియా విజయం సాధించేనా?



భారత్– సౌతాఫ్రికా మధ్య మూడు వన్డేల సిరీస్ ఉత్కంఠభరిత దశకు చేరుకుంది. నవంబర్ 30న రాంచీలో ఇరు జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించగా, ఇటీవల రాయ్‌పుర్‌లో జరిగిన రెండో వన్డేలో సౌతాఫ్రికా 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. దీంతో రెండు మ్యాచ్?లు ముగిసేసరికి సిరీస్ 1- 1తో సమం అయ్యింది. ఇక ఇరుజట్ల మధ్య సిరీస్ డిసైడర్ మ్యాచ్ డిసెంబర్ 06న విశాఖపట్టణం వేదికగా జరగనుంది. సిరీస్ నెగ్గాలంటే ఈ మ్యాచ్ ఇరుజట్లకు కీలకం కానుంది. ఈ మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా అటు భారత్, ఇటు సౌతాఫ్రికా బరిలోకి దిగనున్నాయి. ఇప్పటికే తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నాయి. ఎలాగైనా కమ్?బ్యాక్ ఇచ్చి ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని టీమ్‌ఇండియా భావిస్తోంది. ఈ నేపథ్యంలో వన్డే ఫార్మాట్‌లో విశాఖపట్టణంలో భారత్ రికార్డులు ఏంటి? ఓసారి లుక్కేద్దాం!

విశాఖ స్టేడియంలో టీమ్‌ఇండియాకు ఘనమైన రికార్డ్ ఉంది. ఈ మైదానంలో భారత్ ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో టీమ్‌ఇండియా ఏడు మ్యాచ్‌ల్లో నెగ్గింది. రెండింటిలో మాత్రమే ఓడిపోయింది. ఒక మ్యాచ్ ఫలితం లేకుండా ముగిసింది. అయితే విశాఖపట్టంలో సౌతాఫ్రికాతో మాత్రం భారత్ ఇప్పటివరకు ఒక్క వన్డే కూడా ఆడకపోవడం గమనార్హం. దీంతో ఈ మ్యాచ్?పై మరింత ఆసక్తి నెలకొంది. విశాఖపట్నంలోని స్టేడియంలోని పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది. ఈ మైదానంలో భారత్ రెండు అత్యధిక స్కోర్లు నమోదు చేసింది. 2019 డిసెంబర్ 18న వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్లకు 387 పరుగులు చేసింది. ఈ గ్రౌండ్?లో టీమ్‌ఇండియాకు ఇదే అత్యధిక స్కోర్. అంతకుముందు 2005 ఏప్రిల్ 5న పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్లకు 356 పరుగులు చేసింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ టీమ్‌ఇండియా గెలిచింది. టీమ్‌ఇండియా స్టార్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు ఈ గ్రౌండ్‌లో మంచి ట్రాక్ రికార్డు ఉంది. 7 మ్యాచ్‌ల్లో కోహ్లీ ఏకంగా మూడు సెంచరీలు చేశాడు. ఇందులో 97.83 యావరేజ్?తో విరాట్ మూడు సెంచరీ నమోదు చేశాడు. వాటితోపాటు ఓ మ్యాచ్?లో 99 పరుగులు, ఇంకొక వన్డేలో 65 రన్స్ స్కోర్ చేశాడు.

అలాగే ఈ మైదానంలో అత్యధిక సెంచరీలు సాధించిన రికార్డు కూడా కోహ్లీ పేరిటే ఉంది. ఇక విశాఖ స్టేడియంలో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ శర్మ (159 పరుగులు, 138 బంతుల్లో) అగ్రస్థానంలో ఉన్నాడు. 2019లో వెస్టిండీస్?తో జరిగిన రెండో వన్డేలో రోహిత్ ఈ స్కోర్ సాధించాడు. ఈ మ్యాచ్?లో భారత్ 107 పరుగుల తేడాతో నెగ్గింది. ఇందులో రోహిత్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్?గా ఎంపికయ్యాడు. ఓవరాల్?గా ఈ స్టేడియంలో రోహిత్ 7 వన్డేల్లో 59.16 యావరేజ్?తో 355 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ, 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ స్టేడియంలో అత్యధిక వన్డే పరుగులు చేసిన ఆటగాళ్లలో ఈ ఇద్దరు టాప్ 2లో ఉన్నారు.

# 12ఏళ్ల నిరీక్షణకు తెర- ఆసీస్ గడ్డపై రూట్ సెంచరీ- యాషెస్ రెండో టెస్టు



2025 యాషెస్ సిరీస్?లో ఆస్ట్రేలియా– ఇంగ్లాండ్? మధ్య రెండో టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. ఇది డే/ నైట్ టెస్టు. బ్రిస్బేన్?లోని గబ్బా మైదానం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్?లో తొలి ఇన్నింగ్స్?లో ఇంగ్లాండ్ 325– 9 స్కోర్?తో ఉంది. క్రీజులో జో రూట్ (135 పరుగులు), జోఫ్రా ఆర్చర్ (32 పరుగులు) ఉన్నారు. ఆసీస్?? బౌలర్లలో మిచెల్ స్టార్క్ 6 వికెట్లతో చెలరేగాడు. ఇక మిచెల్ నజీర్, స్కాట్ బొలాండ్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. తొలి ఇన్నింగ్స్?లో ఇటు రూట్ బ్యాటింగ్, అటు ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ బౌలింగే హైలైట్. గబ్బా మైదానంలో పేస్?తో స్టార్క్ బెంబేలెత్తించాడు. ఇంగ్లాండ్? స్టార్ బ్యాటర్లను ఔట్ చేసి పతనాన్ని శాసించాడు. అయితే స్టార్క్ బౌలింగ్?కు ఇంగ్లాండ్ బ్యాటర్లు ఒక్కొక్కరుగా దాసోహం అయిపోతే, జో రూట్ మాత్రం నిలబడ్డాడు. సూపర్ బ్యాటింగ్ స్కిల్స్?తో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే తన టెస్టు కెరీర్?లో తొలిసారి ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారి సెంచరీ సాధించాడు. రూట్ 181 బంతుల్లో 100 పరుగుల మార్క్ అందుకున్నాడు.కాగా, ఆస్ట్రేలియా గడ్డపై రూట్? ఇప్పటిదాకా నాలుగు యాషెస్ సిరీస్‌లు ఆడాడు. ఈ నాలుగింటిలో అతడు ఈ మ్యాచ్?కు ముందుదాకా ఆసీస్ గడ్డపై సెంచరీ చేయకపోవడం గమనార్హం. తాజా సెంచరీనే రూట్?లో ఆస్ట్రేలియా గడ్డపై తొలి సెంచరీ. అక్కడ శతకం నమోదు చేసేందుకు రూట్ 30 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. అలాగే రూట్? కెరీర్?లో ఇది 40వ టెస్టు సెంచరీ కావడం విశేషం.




# 'అవతార్ 3' సందడి మొదలైంది... ఐమాక్స్ అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న విజువల్ వండర్ 'అవతార్' సిరీస్‌లోని మూడో చిత్రం 'అవతార్: ఫైర్ అండ్ యాష్' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రేక్షకుల నిరీక్షణకు తెరదించుతూ, ఈ చిత్రానికి సంబంధించిన ఐమాక్స్ (%×వీూాశ%) అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైనట్లు ట్వంటీయత్ సెంచరీ స్టూడియోస్ అధికారికంగా ప్రకటించింది.

ఈ చిత్రాన్ని డిసెంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. భారతదేశంలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం భాషల్లో ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. దీంతో తెలుగు ప్రేక్షకులు కూడా ఈ అద్భుతమైన దృశ్య కావ్యాన్ని తమ మాతృభాషలో ఆస్వాదించే అవకాశం లభించింది.

ఈసారి 'అవతార్ 3'ను ఐమాక్స్ ఫార్మాట్‌తో పాటు, మొట్టమొదటిసారిగా డాల్బీ విజన్ సినిమా (%ఐశీశ్రీఎఎ ఎఱంఱశీఅ జఱఅవఎa%) టెక్నాలజీతోనూ విడుదల చేస్తున్నారు. ఇది ప్రేక్షకులకు మునుపెన్నడూ లేని సరికొత్త సినిమాటిక్ అనుభూతిని అందిస్తుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఈవెంట్ ఫిల్మ్‌గా భావిస్తున్న ఈ సినిమా టికెట్ల కోసం అభిమానులు ఇప్పటికే థియేటర్ల వెబ్‌సైట్లను సందర్శిస్తున్నారు.



# 'అఖండ-2' విడుదల వాయిదా



టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ-మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన లేటెస్ట్ మూవీ అఖండ 2: ది తాండవం విడుదల వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం నేడు (డిసెంబర్ 5) థియేటర్లలో ఆ చిత్రం విడుదల కావాల్సి ఉంది. కానీ రిలీజ్‌కు కొన్ని గంటల ముందు సినిమా పోస్ట్ పోన్ చేస్తున్నట్లు నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ సోషల్ మీడియాలో ప్రకటించింది. నిజానికి అఖండ 2 ఆర్థిక సమస్యల్లో చిక్కుకున్నట్లు గురువారం సాయంత్రం వార్తలొచ్చాయి. ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వం టికెట్ రేట్ల పెంపుతోపాటు ప్రీమియర్ షోలు వేసుకునేందుకు అనుమతులు ఇచ్చింది. దీంతో అంతా సెట్ అయిందని అనుకున్నారు. కానీ అక్కడికి కాసేపటికే గురువారం రాత్రి ప్లాన్ చేసిన ప్రీమియర్స్‌ను మేకర్స్ రద్దు చేయడంతో మళ్లీ సమస్యలు ఉన్నట్లు వచ్చిన వార్తలకు బలం చేకూరింది. ఆ తర్వాత గురువారం రాత్రి 11.30 గంటల సమయంలో మూవీ విడుదలను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ అనౌన్స్ చేసింది. అనివార్య కారణాల వల్ల అఖండ 2 షెడ్యూల్ ప్రకారం విడుదల కావడం లేదని తెలిపింది. ఆ విషయం పట్ల చింతిస్తున్నామని, ఆ క్షణం తమకు చాలా బాధాకరమైనదని చెప్పింది. ప్రతి అభిమాని, సినీ ప్రేమికుడికి ఇది కలిగించే నిరాశను తాము అర్థం చేసుకుంటామని పేర్కొంది.




# ప్రతీ ఏటా జపాన్‌కు వస్తా: ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ జపాన్‌లో సందడి చేశారు. ఎస్ఎస్ రాజమౌళి అద్భుత సృష్టి 'బాహుబలి' రెండు భాగాలను కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్కడ ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ నెల 12న ఈ సినిమా జపాన్‌లో విడుదల కానున్న నేపథ్యంలో ఈ స్పెషల్ స్క్రీనింగ్ కోసం ఆ దేశానికి వెళ్లిన ప్రభాస్, అక్కడి అభిమానులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. తన వినయంతో, ఆప్యాయతతో అందరి మనసులు గెలుచుకున్నారు.

ఈ సందర్భంగా అభిమానులను ఉద్దేశించి ప్రభాస్ మాట్లాడారు. "మీ ప్రేమకు ధన్యవాదాలు. బాహుబలి తర్వాత రాజమౌళి, శోభు, లక్ష్మి అందరూ మీ గురించి చాలా గొప్పగా చెప్పారు. మీరు చాలా మంచి అభిమానులని, ఎమోషనల్ పీపుల్ అని అనేవారు. గడిచిన 10 ఏళ్లుగా జపాన్ గురించి వింటూనే ఉన్నాను. ఎట్టకేలకు మిమ్మల్ని చూశాను. థ్యాంక్యూ" అని అన్నారు. "జపాన్‌కు వచ్చి మిమ్మల్ని వ్యక్తిగతంగా కలవాలనేది నా కల. అది ఇప్పుడు నెరవేరింది. లక్ష్మి గారిలాగే నేను కూడా ప్రతీ ఏటా ఇక్కడికి వచ్చి మిమ్మల్ని కలుస్తానని ఆశిస్తున్నాను" అని అభిమానులతో డార్లింగ్ అన్నారు. 'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' చిత్రాలను కలిపి ఒకే భాగంగా ఈ స్పెషల్ ఎడిషన్‌ను రూపొందించారు. ప్రభాస్ రాకతో భారతీయ సినిమాకు, జపాన్ ప్రేక్షకులకు మధ్య బంధం మరింత బలపడింది.

ప్రస్తుతం ప్రభాస్ 'ది రాజాసాబ్', 'స్పిరిట్', 'ఫౌజీ', 'సలార్: పార్ట్ 2 – శౌర్యాంగ పర్వం', 'కల్కి 2898 ఏడీ పార్ట్ 2' వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'బాహుబలి' సిరీస్‌లో రానా, అనుష్క, తమన్నా, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించిన విషయం తెలిసిందే.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**